ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 22.7.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆరోగ్య కారణాల వల్ల ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి సమర్పించారు.
2. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి, స్థిరమైన ఉపాధిని సృష్టించడానికి, ఇంటి ఆదాయాన్ని మెరుగుపరచడానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
3. ఢాకాలోని ఉత్తర ప్రాంతంలో బంగ్లాదేశ్ వైమానిక దళ జెట్ కూలిపోవడంతో పైలట్ తో సహా కనీసం 20 మంది మరణించారని, 171 మంది గాయపడ్డారని ఆ దేశంలోని ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ ISPR సంస్థ తెలిపింది.
4. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

---------------------

**VP-RESIGN**

ఆరోగ్య కారణాల వల్ల ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్యం కాపాడుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వైద్యులు ఇచ్చిన సలహాల మేరకు రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖలో ధంఖర్ తెలిపారు. తన పదవీకాలంలో అచంచలమైన మద్దతు ఇచ్చినందుకు రాష్ట్రపతికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆయన మంత్రి మండలికి కూడా ధంఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి సహకారం, మద్దతు అమూల్యమైనదని, తాను పదవిలో ఉన్న సమయంలో చాలా

నేర్చుకున్నానని ఆయన అన్నారు. పార్లమెంటు సభ్యులందరి నుండి తనకు లభించిన ఆప్యాయత, నమ్మకం ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు.

**NSD**

---------------------

**HOUSE – ADJOURNED**

పలు అంశాలపై ప్రతిపక్ష సభ్యుల గందరగోళం మధ్య పార్లమెంట్ ఉభయ సభలు ఈరోజుకి వాయిదా పడ్డాయి. ఆపరేషన్ సిందూర్, తదితర అంశాలపై చర్చ చేపట్టాలని ప్రతిపక్ష సభ్యులు గందరగోళం సృష్టించడంతో లోక్ సభ రెండుసార్లు వాయిదా పడింది. అయితే మూడవ సారి సభ సమావేశమైనప్పుడు కాంగ్రెస్, డిఎమ్.కె, సమాజ్ వాది పార్టీ తదితర ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు వెళ్ళి గందరగోళం సృష్టించారు. ఈ సమయంలో స్పీకర్ మాట్లాడుతూ... సభ ముందుగా నిర్ణయించిన ప్రకారం కార్యకలాపాలు ముగిసాక ఈ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా వుందని ఓం బిర్లా తెలిపారు. అయినప్పటికీ సభలో గందరగోళం సద్దుమణగకపోవడంతో స్పీకర్ సభను ఈ రోజుకి వాయిదా వేశారు. అంతకుముందు ఉదయం సభ సమావేశమైనప్పుడు 12 గంటల వరకు వాయిదా పడింది. అనంతరం సభ సమావేశమైనప్పుడు కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ, డిఎమ్.కె. సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకువెళ్ళి గందరగోళం సృష్టించారు. కాగా, ఆపరేషన్ సిందూర్ పై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా వుందని పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు.

**NSD**

---------------------

**PAR - RAHUL GANDHI**

పార్లమెంట్ లో ప్రతిపక్ష సభ్యులకు ప్రభుత్వం మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధి ఆరోపించారు. పార్లమెంట్ వెలుపల మాట్లాడుతూ రాహుల్ గాంధి... సభలో కేవలం మంత్రులకు మాత్రమే మాట్లాడే అవకాశం ఇస్తున్నారని, ప్రతిపక్ష సభ్యులకు ఇవ్వడం లేదని అన్నారు.

**---------- BYTE RAHUL GANDHI -----------**

**NSD**

----------------------

**PAR- RAJIV PRATAP RUDY**

కాగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధి చేసిన ఆరోపణపై స్పందిస్తూ బిజెపి ఎంపి రాజీవ్ ప్రతాప్ రూడి ఈ ఆరోపణను ఖండించారు. పార్లమెంట్ వెలుపల ఆకాశవాణితో ప్రత్యేకంగా మాట్లాడుతూ రూడి... సభలో ఎవరికి ఎప్పుడు మాట్లాడే అవకాశం ఇచ్చే అధికారం లోక్ సభ స్పీకర్ కు వుంటుందని, ఈ విషయంలో రాహుల్ గాంధి రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.

**NSD**

----------------------

**LS - INFLATION**

ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి, స్థిరమైన ఉపాధిని సృష్టించడానికి, ఇంటి ఆదాయాన్ని మెరుగుపరచడానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని తెలిపింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో ఈ విషయం తెలిపారు. అవసరమైన ఆహార పదార్థాల కోసం బఫర్ నిల్వలను పెంచడానికి, బహిరంగ మార్కెట్లో సేకరించిన ధాన్యాల వ్యూహాత్మక అమ్మకాలను ప్రోత్సహించడానికి, సబ్సిడీ ధరలకు ఎంపిక చేసిన ఆహార పదార్థాల రిటైల్ అమ్మకాలను సులభతరం చేయడానికి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుందని ఆమె చెప్పారు. ఈ చర్యలు ఫలితాలను ఇచ్చాయని, తత్ఫలితంగా సగటు రిటైల్ ద్రవ్యోల్బణం రేటు 2023-24లో 5.4 శాతం నుండి 2024-25లో 4.6 శాతానికి తగ్గిందని సీతారామన్ అన్నారు, ఇది గత ఆరు సంవత్సరాలలో అత్యల్పం అని కూడా ఆర్థిక మంత్రి తెలిపారు.

**NSD**

----------------------

**NT. BANGLADESH-AIRCRAFT CRASH**

ఢాకాలోని ఉత్తర ప్రాంతంలో బంగ్లాదేశ్ వైమానిక దళ జెట్ కూలిపోవడంతో పైలట్ తో సహా కనీసం 20 మంది మరణించారని, 171 మంది గాయపడ్డారని ఆ దేశంలోని ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ ISPR సంస్థ తెలిపింది. బంగ్లాదేశ్ వైమానిక దళానికి చెందిన F-7 BGI

విమానం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో శిక్షణా చోదకానికి బయలుదేరి, కొద్దిసేపటికే ఢాకా ఉత్తర ప్రాంతంలోని మైల్‌స్టోన్ స్కూల్ కాలేజీ క్యాంపస్‌లో కూలిపోయిందని ISPR తెలిపింది. బంగ్లాదేశ్ F-7 వైమానిక విమానం చైనా తయారు చేసిన చెంగ్డు J-7 విమానానికి ఆధునిక రూపాంతరం, కాగా ఇది సోవియట్ MiG-21 నమూనాల ఉంటుంది. ఈ సంఘటన తర్వాత గాయపడిన వారిని రక్షించడానికి మృతదేహాలను వెలికితీసే చర్యలు చేపట్టారు. కాగా ఈ విమానం ముక్కు భాగం పాఠశాల భవనం మెట్లలోకి దూసుకుపోగ, రెండు రెక్కలు మెట్లకు ఇరువైపులా ఉన్న తరగతి గదులను చెల్లాచెదురు చేశాయి.

**NSD**

---------------------

**PM-DHAKA CRASH**

ఢాకాలో జరిగిన ఘోర వైమానిక విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. బంగ్లాదేశ్‌కు భారత్ ఎల్లప్పుడు సంఘీభావం తెలుపుతుందని, సాధ్యమైన సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

---------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

--------------------

**RAKSHA KHADSE-BILLS**

క్రీడా రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పార్లమెంట్ సమావేశాల్లో జాతీయ క్రీడా పాలన బిల్లు 2025 ప్రవేశపెట్టనున్నట్లు యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన గోథియా స్పెషల్ ఒలింపిక్స్ ట్రోఫీ 2025 విజేతల

సత్కార కార్యక్రమంలో నిఖిల్ ఖడ్సే ప్రసంగిస్తూ, క్రీడలను అట్టడుగు స్థాయి నుండి అభివృద్ధి చేయడం, దేశంలోని ప్రాంతం నుండి యువత ప్రతిభను గుర్తించి, వారు రాణించడానికి అవకాశాలను కల్పించడం ఖేలో భారత్ నీతి 2025 కార్యక్రమ లక్ష్యంగా ఉందని వివరించారు.

**బైట్ నిఖిల్ ఖడ్సే**

**NSD**

---------------------

**MAHA CM SHIVAJI FORT**

ఛత్రపతి శివాజీ మహారాజ్ కృషి, సేవలు ఎల్లప్పుడూ ప్రపంచవ్యాప్తంగా వర్థిల్లుతాయని, ఛత్రపతి శివాజీ మహారాజ్ 12 కోటలను యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాలుగా గుర్తించడం ఆయన కృషికి గొప్ప విజయమని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 12 కోటలను ప్రపంచ వారసత్వ ప్రదేశాలుగా గుర్తించినందుకు జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ గౌరవం మొత్తం దేశానికి, మరాఠీ ప్రజలకు గర్వకారణమని ఫడ్నవీస్ అన్నారు.

**NSD**

---------------------

**IMD-WEATHER**

హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న రెండు రోజుల్లో పశ్చిమ ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఢిల్లీ, హర్యానా, పంజాబ్, చండీగఢ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, కేరళ, మహే, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలలో కూడా రాబోయే 2-3 రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**--------- BYTE ---------**

**NSD**

---------------------

**SANJIO EP-I 21-07-2025**
**PM-DHAKA CRASH**

Prime Minister Narendra Modi has expressed sadness at the loss of lives in a tragic air crash in Dhaka. In a social media post, Mr Modi gave his condolences to the bereaved families. He prayed for the swift recovery of those injured. The Prime Minister added that India stands in solidarity with Bangladesh and is ready to extend all possible support and assistance.

**AKSHIT/1928**

**SKS NP-I**
**21.07.2025**
**MAHA CM SHIVAJI FORT**

Maharashtra Chief Minister Devendra Fadnavis today said that the work of Chhatrapati Shivaji Maharaj was always global, asserting that the recognition of 12 forts of Chhatrapati Shivaji Maharaj as World Heritage Sites by UNESCO has given formal recognition to the global nature of his work. While speaking at a function to celebrate recognition of 12 forts of Chhatrapati Shivaji Maharaj as World Heritage Sites, Fadnavis said, this honour is a source of pride for the entire country and the Marathi people. He said that the Central government gave priority to the nomination of 12 forts sent by the Maharashtra government and officially recommended 12 forts to UNESCO. Fadnavis further said that various states from across the country had suggested many places, but Prime Minister Narendra Modi was insistent that only the forts of Chhatrapati Shivaji Maharaj should represent India.<>

**IANS/0047 HRS**

**PARAS EP-I 21-07-2025**
**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over Himachal Pradesh and Uttarakhand till tomorrow. Heavy rainfall is likely over West Uttar Pradesh, Haryana, Punjab during the next two days. Places over Delhi, Haryana, Punjab, Chandigarh, Bihar,

Chhattisgarh, Kerala, Mahe, Konkan, Goa, Maharashtra, and the northeastern states are also expected to witness heavy rainfall during the next 2-3 days. IMD further forecast thunderstorms and lightning conditions over Bihar, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Odisha and Sub-Himalayan West Bengal. Thunder squalls over the Andaman and Nicobar Islands are likely to continue till the 26th of this month.

**AKSHIT/2014**

**SANJIO EP-I 21-07-2025**
**RAKSHA KHADSE-BILLS**

Minister of State for Youth Affairs and Sports Raksha Nikhil Khadse said that The National Sports Governance Bill 2025, which will be introduced in the current Monsoon Session, aims to promote the sports sector. Addressing the felicitation ceremony of winners of Gothia Special Olympics Trophy 2025 in New Delhi, she said, the Khelo Bharat Niti 2025 initiative aims to develop sports from the grassroots level, ensuring that talent from every demographic and region of the nation is identified and provided opportunities to excel. Speaking to the media about the National Anti Doping Amendment bills, Ms. Khadse stated that the government wants to eliminate the problems of federations, players and coaches. She said the policies in the upcoming bills will strengthen the infrastructure of the sports sector.

**BYTE- RAKSHA NIKHIL KHADSE (FROM 4 MIN ON GNR MAIL)**

**<<<>>> AKSHIT/2047**

**SKS::KR NP-II**
**21.07.2025**
**NT. BANGLADESH-AIRCRAFT CRASH**

At least 20 people, including the pilot, were killed and 171 people were injured after a Bangladesh Air Force jet crashed in Dhaka’s Uttara area this afternoon, said Inter-Services Public Relations (ISPR) of Bangladesh. The F-7 BGI aircraft of Bangladesh Air force took off for a training flight at 1:06 pm and crashed shortly after into Milestone School and College campus in the Uttara area of Dhaka, according to the ISPR.

Bangladesh's F-7 is a modern variant of China's Chengdu J-7, which itself modelled on the Soviet MiG-21. Its production ceased after China delivered the last of 16 units of F-7 BGIs to Bangladesh in 2013. Authorities

this evening called off the operation to rescue the injured and recover the bodies of the dead following the incident. The mission was reportedly wrapped up at 7.30pm.

Earlier, at 1.06pm, a training aircraft of the Air Force crashed shortly after take-off. The nose of the plane pierced the staircase of the school building while the two wings tore through the classrooms on either side of the stairs. The two classrooms were reportedly packed with first-graders, reports the Daily Sun, a leading daily in Bangladesh.

Nine units of the Fire Service brought the fire under control at 2.25pm, paving the way for rescue operations. Along with the Fire Service, Army, Air Force, BGB, and other agencies joined the rescue operations.

An emergency hotline has been launched at the National Institute of Burn and Plastic Surgery, Dhaka following the aircraft crash. The hotline number is 01949-043697, authorities said.

Prime Minister Narendra Modi today expressed deep shock at the loss of lives, many of them young students, in a tragic air crash in Dhaka and offered to extend all possible support and assistance.

In a social media post the Prime Minister said, he is deeply shocked and saddened at the loss of lives, many of them young students, in a tragic air crash in Dhaka. He expressed his condolences to the bereaved families and prayed for the swift recovery of those injured. Prime Minister said, India stands in solidarity with Bangladesh and is ready to extend all possible support and assistance.

The Bangladesh government has declared a one-day state mourning following the incident.**<><><>**

**NAVALSANG PARMAR/DHAKA/MAIL/2227 HRS.**

**TRIPTI** **MP-I**

**22.07.2025**

**VP-RESIGN**

Vice President Jagdeep Dhankhar has resigned from the post citing health reasons. In a letter written to President Droupadi Murmu, Mr Dhankhar said, to prioritise health care and abide by medical advice, he has resigned effective immediately. He expressed his gratitude to the President for her unwavering support during his tenure. Mr Dhankhar also expressed his deep gratitude to Prime Minister Narendra Modi and the esteemed Council of Ministers. He said, Prime Minister's cooperation and

support have been invaluable, and he has learnt much during his time in office. He said the warmth, trust, and affection he has received from all the Members of Parliament would ever be cherished at and embedded in my memory.

Mr Dhankhar said he is deeply thankful for the invaluable experiences and insights he gained as Vice President in this great democracy. Mr Dhankhar said, it has been a privilege and satisfaction to witness and partake in India's remarkable economic progress and unprecedented exponential development during this significant period. He said, serving in this transformative era of this nation's history has been a true honour.

**<><>ANAND/ 0446**

**TRIPTI MP-I**

**22.07.2025**

**LS - INFLATION**

The Government has said that it has taken a series of measures to control inflation, with the focus on generating sustainable employment and improving household income. Union Finance Minister Nirmala Sitharaman said this in a written reply to a question in the Lok Sabha yesterday. She said, the government took the decisions to augment the buffer stocks for essential food items, conducted strategic sales of procured grains in the open market, and facilitated retail sales of selected food items at subsidized rates. Ms Sitharaman said, these steps yielded results and consequently the average retail inflation rate declined from 5.4 per cent in 2023-24 to 4.6 per cent in 2024-25 which is the lowest in the last six years.

**<<>> CB/0608**